జాతీయ తెలుగు దినపత్రిక

**ప్రజా జ్యోతి**

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

**నిజామాబాద్**

సోమవారం 3 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## నేడు జిల్లా జైలుకు జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా రాక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్ర కారగారంకు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా రానున్నారు. నిజామాబాద్ జిల్లా జైలులో సోమవారం వివింగ్ యూనిట్ ప్రారంభానికి డిజి వస్తున్నట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లా జైలు సంధర్శనతో పాటు వివింగ్ యూనిట్ ప్రారంభ వేడుకలలో జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి సంపత్ తో పాటు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధూశర్మలు,ఇతర అధికారులు పాల్గొనున్నారు.

# బడ్జెట్ పై కాంగ్రెస్...

# మతిలేని మాటలు



### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047నాటికి వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం, పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే

### బిజెపి కేంద్రప్రభుత్వ బడ్జెట్ లో


## జిల్లాకు అన్యాయమే



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లా అభివృద్ధికి నిధులు రాబట్టడంలో జిల్లా ఎంపీ విఫలమయ్యారని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత విమర్శించారు. ఈరోజు ఆమె విలేకరులకు విడుదల చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధిపత్య వర్గాల ముఖ్యంగా గుజరాత్ కార్పోరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని

## నిజామాబాద్ కి స్మార్ట్ సిటీ ఇవ్వాల్సిందే!

### నార్త్ తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం చైర్మన్ డాక్టర్ కేశవులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ లో ఈసారైనా రాష్ట్రానికి అదనపు నిధులు దక్కుతాయని,తగిన తోడ్పాటు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ప్రజలు ఆశించారని కానీ వారికి నిరాశే మిగిలిందని నార్త్ తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం ఫౌండర్,చైర్మన్ డాక్టర్ బి కేశవులు అన్నారు. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ జాతీయ స్థూల జాతీయోత్పత్తిలో తెలంగాణ

# జిల్లా మెడికల్ కళాశాలకు కర్నాటి యాదగిరి మృతదేహం అప్పగింత



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కామ్రేడ్ యాదగిరి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ఎన్ఆర్ భవన్ కోటగల్లి వద్ద పార్టీ శ్రేణులు,వివిధ పార్టీ,ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కేజీ రామచంద్రరావు,కామ్రేడ్ కే. రమ మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) సీనియర్ నాయకుడు, 40సంవత్సరాల పాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా,నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ కర్నాటి యాదగిరి మరణించడం పార్టీకే కాకుండా,పీడిత ప్రజలకు తీరని లోటన్నారు. అత్యంత త్యాగపూరిత జీవితం?ఆయనదన్నారు. 1969లో సాంఘిక సంక్షేమ శాఖ లో ఎలీసీ గా ఉద్యోగం చేస్తూ కామ్రేడ్ డీవీ కృష్ణ,దాసు స్పూర్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరంచారన్నారు. అనేక నిర్భందాలను,ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని ఎదుర్కొన్నారన్నారు. కామ్రేడ్ యాదగిరి కళ్ళను లయన్స్ క్లబ్ వారికి అందించడం,శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం,నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగించడం అత్యంత ఆదర్శనీయమన్నారు. కామ్రేడ్ కర్నాటి యాదగిరి కి సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ విప్లవజోహార్లు అర్పిస్తున్నదన్నారు. కామ్రేడ్ యాదగిరన్న కుటుంబ సభ్యులకు,సహచర కామ్రేడ్ లకు సంతాపాన్నిసానుభూతిని తెలియచేస్తునా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు,సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు .సూర్యం,వి.ప్రభ ాకర్,ఎం .హన్మేశ్ ,న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య,జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు,సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య,ప్రొ. లింబాద్రి,డాక్టర్ లక్ష్మారెడ్డి,డాక్టర్ సూరి,నర్రా రామారావు,కోటపాటి నరసింహా నాయుడు, వేణుగోపాల్,కాకతీయ రజనీకాంత్,ఏఎస్ పోశెట్టి,భక్తవ త్సలం ,మీసాల సుధాకర్,మాస్ లైన్ పార్టీ ప్రజాసంఘాలు నరేందర్,రామకృష్ణ వెంకన్న ,దేవరాం, రాజేశ్వర్ సుధాకర్,ఎ ాయన్న గంగన్న, ముత్తెన్న, మల్లేష్,సురేష్,కిషన్,మురళి,రమేష్,సత్తెక్క , వివిధ పార్టీ,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా జైలుకు జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా రాక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్ర కారగారంకు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా రానున్నారు. నిజామాబాద్ జిల్లా జైలులో సోమవారం వివింగ్ యూనిట్ ప్రారంభానికి డిజి వస్తున్నట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లా జైలు సంధర్శనతో పాటు వివింగ్ యూనిట్ ప్రారంభ వేడుకలలో జైళ్ళ శాఖ వరంగల్ రేంజ్ డిఐజి సంపత్ తో పాటు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూశర్మలు,ఇతర అధికారులు పాల్గొనున్నారు.

# బడ్జెట్ పై కాంగ్రెస్ మతిలేని మాటలు

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ నాయకులు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047నాటికీ వికసిత్ భారత్ కల సాకారానికి ముందడుగే ఈ బడ్జెట్ అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం,పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ఉద్యోగులకు వ్యక్తిగత పన్ను చెల్లింపులో 12.75లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. సూక్ష్మ,చిన్న తరహా,పరిశ్రమల ధ్వరా మహిళ సాధికారాతకు ప్రస్తుతంకోటికి పైగా ఎంఎస్ఎంఈ ల ద్వారా 7.5కోట్ల మందికి పైగ ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వచ్చే ఐదు ఏళ్లలో 1.5లక్షల కోట్లకు పైగ రుణ సహాయం అందనుందన్నారు.కేంద్ర ప్రభుత్వం కిసాన్ క్రెడిట్ కార్డుల ధ్వరా తక్కువ వడ్డీకె ఇచ్చే రుణ సదుపాయం 3లక్షల నుండి 5లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ధ్వరా 7.7కోట్ల రైతులకు లబ్ది చేకూరానున్నట్లు తెలిపారు. పత్తి ఉత్పత్తిని పెంచడానికి ప్రత్యేక మిషన్ ఏర్పాటుతో పాటు చిరు ధాన్యల స్వయం సమృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 50వేల అటల్ లాబ్స్ ఏర్పాటు చేయడంతో పాటు విద్య రుణాలు తీసుకున్న వారికీ 10లక్షల వరకు టీసీఎస్ (టాక్స్ కలెక్షన్ ఎట్ సోర్స్) ను తొలగించిందన్నారు. వైద్య రంగంలో రాబోయే 5ఏళ్లలో 75వేల మెడికల్ సీట్ల అందుబాటులో తీసుకొస్తాం అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో క్యాన్సర్ చికిత్సకు డేకేర్ కేంద్రాలను ఏర్పాటుకు కేంద్రం పునుకుందన్నారు. చెప్పుల తయారీకి సంబంధించి యంత్రాలు, తోళ్ల రహిత చెప్పుల తయారీకి చర్యలు తీసుకోవడం ద్వారా 22లక్షల మంది ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఒక కోటి గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా వర్తించేల పథకం తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాల మౌలిక సదుపాయాలకు లక్షన్నర కోట్లు వడ్డీ రహిత రుణాలు అందించనున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకొని వారు మతిలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజల గుండెల్లో నిలిచిపోయేల ఉందన్నారు అది జిర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విషం చీమ్ముతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి కమీషన్లకు ఎగపడి దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇస్తది కాని దోచుకోవడానికి,దాచుకోవడానికి నిధులు ఇవ్వదు అని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు నాగరాజు,బీజేపీ నాయకులు మల్లేష్ గుప్తా,నాయకులు ఆనంద్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కి స్మార్ట్ సిటీ ఇవ్వాల్సిందే!

## ...నార్త్ తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం ఛైర్మన్ డాక్టర్ కేశవులు.



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్ లో ఈసారైనా రాష్ట్రానికి అదనపు నిధులు దక్కుతాయని,తగిన తోడ్పాటు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ప్రజలు ఆశించారని కానీ వారికి నిరాశే మిగిలిందని నార్త్ తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం ఫౌండర్,ఛైర్మన్ డాక్టర్ బి కేశవులు అన్నారు. నిన్న కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ జాతీయ స్థూల జాతీ-యోత్పత్తిలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని,కానీ తాజా కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని,గిరిజన యూనివర్సిటీకి నిధులు సహా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డాక్టర్ బి కేశవులు అన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు మరీ అన్యాయం జరిగిందని,నిజామాబాద్ లేదా అదిలాబాద్ కు కనీసం స్మార్ట్ సిటీ నైనా కేటాయించలేదని,ముగ్గురు ఎంపీలను భారీ మెజార్టీతో గెలిపించినప్పటికీ ఉత్తర తెలంగాణపై కేంద్రం ఏమాత్రం ఔధర్యము చూపించలేదని డాక్టర్ కేశవులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఎంపీలు పదే పదే ఢిల్లీ పర్యటనలు చేసినా ఫలితం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. తాజా బడ్జెట్ లో తెలంగాణకు హక్కుగా వచ్చే వాటాలే తప్ప ప్రత్యేక మైనా కేటాయింపులు ఏమీ లేవని. కొత్త బడ్జెట్ ప్రకారం పన్నుల్లో వాటా,కేంద్ర పథకాలు,ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ల ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ45 వేల కోట్లు అందనున్నాయని. సెంట్రల్ జీఎస్టీ,ఇన్కమ్ ట్యాక్స్,సీజీఎస్టీ,కస్టమ్స్ ట్యాక్స్,ఎక్సైజ్ డ్యూటీ,సర్వీస్ ట్యాక్స్,కార్పొరేట్ ట్యాక్స్ ద్వారా కేంద్రానికి సమకూరే ఆదాయంలో రాష్ట్రానికి నిర్ణీత వాటా ప్రకారం 2.102శాతం నిధులు అంటే రూ. 29,890కోట్లు మాత్రమే తెలంగాణకు వస్తున్నాయని డాక్టర్ కేశవులు తెలిపారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో జిల్లాకు అన్యాయమే

## బహుజన లెఫ్ట్ పార్టీ అధ్యక్షురాలు - సబ్బని లత

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లా అభివృద్ధికి నిధులు రాబట్టడంలో జిల్లా ఎంపీ విఫలమయ్యారని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత విమర్శించారు. ఈరోజు ఆమె విలేకరులకు విడుదల చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధిపత్య వర్గాల ముఖ్యంగా గుజరాత్ కార్పోరేట్ గుత్తేదారులకు కాసుల వర్షం కురిపించే విధంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తగిన మనిధులు సాధించడంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన 8 మంది బిజెపి ఎంపీలు విఫలమయ్యారని ఆరోపించారు.

అదేవిధంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి నేటికీ లక్షలాది మంది బహుజన శ్రామిక వర్గ ప్రజలకు చెందిన యువత ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వెళు ్నారని దండి వెంకట్ తెలిపారు. తెలంగాణ జిల్లాల్లోని 10 లక్షల మంది బీడీ కార్మికుల సంక్షేమానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయికపోవడం కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు తేటతెల్లం చేసిందన్నారు. రైతాంగం, వ్యవసాయ కార్మికులకు, సంఘటిత రంగంలో పని చేస్తున్న కోట్లాదిమంది బహుజన శ్రామిక వర్గానికి, భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కంటే కార్పోరేట్ కంపెనీలకు దేశ సంపద దోచిపెట్టే బడ్జెట్ అని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసి బోర్డుకు చైర్మన్ ను నియమించిన కేంద్ర ప్రభుత్వం బోర్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేరకపోవడం ప్రభుత్వ దివాలాకోరుతం తెలుస్తుందన్నారు. హైదరాబాద్ నుండి పూనే, ముంబైకి అదుపు రైళ్లను సాధించ డంలో, నిజామాబాద్, నిర్మల్ ఆదిలాబాద్, కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి హైదరాబాద్ కు లింక్ చేస్తూ రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సబ్బని లత డిమాండ్ చేశారు.

